# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ · జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 02 సంచిక : 49, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 16- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

### సరికొత్త బాలిస్టిక్ మిస్సైల్ సిద్ధమైంది



అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలది సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో

## లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్




- యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభం
- యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుంది

## తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర: నాదెండ్ల బ్రహ్మం

2లో




పేదలు సంతోషంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదన్న టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ

జగన్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపణ

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం

## 31 మంది మృతదేహాల గుర్తింపు పూర్తి..

- 12 కుటుంబాలకు అప్పగింత
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించిన అధికారులు
- ఇప్పటివరకు 12 మృతదేహాలు వారి కుటుంబ సభ్యులకు అప్పగింత
- ఇంకా అందని గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ డీఎన్ఏ నివేదిక
- ప్రమాదంలో గాయపడిన 13 మందికి ఆసుపత్రిలో కొనసాగుతున్న చికిత్స
- మృతదేహాల గుర్తింపు ప్రక్రియలో ఫోరెన్సిక్ బృందాల నిరంతర కృషి



వివరాలు 2లో..

అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 31 మందిని డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించినట్టు సివిల్ ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. వీరిలో 12 మంది మృతదేహాలను ఇప్పటికే వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు తెలిపారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మిగతా..2లో




# మంత్రి పొంగులేటి

- సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తాం
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయి
- కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం

## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై

# జీఎస్టీ తగ్గించండి

### పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు

- రాష్ట్రంలోని వివిధ అంశాలపై సీఎం, కేంద్రమంత్రి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం
- అమరావతిలో సమావేశం
- హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక
- ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా మిగతా..2లో

## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన కేంద్ర అధికారులు

- డయాఫ్రంవాల్, బట్రస్ డ్యాంల నిర్మాణాలను పరిశీలించిన కేంద్ర జల సంఘం బృందం
- కేంద్ర జలసంఘం బృందానికి సంబంధిత వివరాలు తెలియజేసిన ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు



- గోదావరి వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ప్రతిబంధకం ఎదురుకాకుండా చర్యలు తీసుకున్నామన్న ఇంజనీరింగ్ అధికారులు



## సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి భేటీ

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి జయంత్ చౌదరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో స్కిల్ డెలప్మెంట్ కు సంబంధించి తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి అభినందించారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్ కు కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. రేపు కౌశల్ మందన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చారు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి.



## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్

- కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ
- జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలి
- ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం

## ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక

# సాంకేతిక బోధన..

### ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకొంది. రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ఫ్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.



వివరాలు 2లో..

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి

## ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

- గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం
- తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం
- ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు
- దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి



## పుణెలో ఘోర ప్రమాదం

నదిలో కూలిన వంతెన.. అనేక మంది గల్లంతు!

ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం




## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడుల్లో అమెరికా ప్రమేయం లేదు

ఇరాన్ ఏ రూపంలో దాడి చేసినా తాము పూర్తి శక్తితో వాటిని తిప్పి కొడతాం

### జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది..

## రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

'తల్లికి వందనం' సూపర్ సక్సెస్ అయిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్య

తల్లుల ఆనందం చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందంటూ ఎద్దేవా



అమరావతి: 'తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. మిగతా..2లో

# కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రతిస్పందిస్తాం: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్: ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అయినా లెక్కచేయకుండా అమెరికాపై దాడికి తెగబడితే ..తమ సాయుధ దళాలు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని స్థాయిలో.. టెహ్రాన్‌పై విరుచుకుపడతాయని హెచ్చరించారు. ఇరాన్ ఏ రూపంలో దాడి చేసినా తాము పూర్తి శక్తితో వాటిని తిప్పి కొడతామన్నారు. టెహ్రాన్–టెల్ అవీవ్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడం తనకు చాలా ఈజీ అని ట్రంప్ పేర్కొన్నారు. తాను తలుచుకుంటే ఈ సంఘర్షణను వెంటనే ముగించగలనని తెలిపారు.

ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ పూర్తిగా నాశనం అవ్వకముందే తమతో అణు ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ ఇప్పటికే టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ మారణ హోమం ఇలాగే కొనసాగితే ఇరాన్‌లో ఏమీ మిగలదన్నారు. ఒకప్పుడు ఇరానియన్ సామ్రాజ్యంగా పేరొందిన దేశాన్ని కాపాడుకోవాలంటే అక్కడి పాలకులు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అగ్రరాజ్యంతో చర్చలు అర్థరహితమని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టంచేశారు. ఒకవైపు తమపై దాడులకు మద్దతునిస్తూ.. మరోవైపు అణు ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరికాదని అన్నారు. తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే ఆయా దేశాలకు చెందిన స్థావరాలపై దాడులు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. కొద్ది రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య అణుఒప్పందం కోసం ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 భేటీలు జరిగినప్పటికీ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఇజ్రాయెల్–ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఒమన్‌లో ఆదివారం జరగాల్సిన ఆరో విడత చర్చలను రద్దు చేసుకున్నారు.

# నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని కోరారు. ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు. తాజాగా విదేశీ పర్యటన ముగిసిన నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఉద్విగ్నత నెలకొంది. రేపటి విచారణలో ఏం జరుగుతుందన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఫార్ములా ఈ రేసును తలపెట్టిన తీరుపై గత ఎనిమిది నెలలుగా ఏసీబీ విచారణ జరుపుతోంది. ఈ సమయంలో అనేక అధికారులను ప్రశ్నించగా, కేసులో విదేశాలకు రూ.55 కోట్లు మళ్లించడంపై ముఖ్యమైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రివర్గ ఆమోదం లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రస్తుత ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి తదితరులను ఏసీబీ విచారించింది. గతేడాది డిసెంబరు 19న ఫార్ములా ఈ రేసుకు సంబంధించి అధికారికంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, దర్యాప్తు లో భాగంగా కేటీఆర్‌ను కూడా ఒకసారి ప్రశ్నించారు. ఇప్పుడు మరోసారి విచారణకు పిలవడం కేసు వేగం పుంజుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర: నాదెండ్ల బ్రహ్మం

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు, ఆయన కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదని, అందుకే తల్లికి వందనం పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో కీలకమైన 'తల్లికి వందనం' పథకం అమలయ్యేసరికి పేటీఎం గొర్రెలకు, వైసీపీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడిందని, ఏమి మాట్లాడాలో తెలియక అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆర్థిక విధ్వంసంతో 2024 ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ స్థితికి దిగజారిందో అందరికీ తెలుసని బ్రహ్మం పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వాలంటే అప్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి జగన్ జమానాలో ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఉత్తి బటన్లు నొక్కి డబ్బా కొట్టుకోవడం జగన్ నైజమని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు నొక్కేసి తనవారికి కాంట్రాక్టు బిల్లులు రిలీజు చేసిన ఘనత జగన్‌దని బ్రహ్మం ఆరోపించారు. జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తాను ఇవ్వడమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం జమ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌దని అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బెల్టులు విద్యార్థులకు అందించిన ఘనత నారా లోకేశ్‌దని నాదెండ్ల బ్రహ్మం ప్రశంసించారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం 31 మంది మృతదేహాల గుర్తింపు పూర్తి..

మొదటి పేజి తరువాయి



మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహం కూడా ఉందని, ఆయన డీఎన్ఏ పరీక్ష ఫలితాలు ఇంకా రావాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. సివిల్ ఆసుపత్రి ఏడీఎంఎస్ డాక్టర్ రజనీష్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ "ఇప్పటివరకు 31 మంది వ్యక్తుల డీఎన్ఏ సరిపోలింది, వారిని గుర్తించాం. వీరిలో 12 మృతదేహాలను ఉదయ్‌పూర్, వడోదర, ఖేడా, కుషీనగర్, అహ్మదాబాద్‌లోని వారి స్వస్థలాలకు పంపించాం" అని తెలిపారు. "మిగిలిన వారి ఆప్తుల మృతదేహాలను తీసుకెళ్లేందుకు మరికొన్ని కుటుంబాలు ముందుకు రావాల్సి ఉంది. ఇతరుల డీఎన్ఏ ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది" అని ఆయన వివరించారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ డీఎన్ఏ పరీక్ష ఇంకా కొనసాగుతోందని డాక్టర్ పటేల్ ధ్రువీకరించారు. "ఇప్పటివరకు ఆయన డీఎన్ఏ సరిపోలలేదు. ఫలితం రాగానే సంబంధిత అధికారులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 13 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని కూడా ఆయన వెల్లడించారు. మృతదేహాలు తీవ్రంగా కాలిపోయి, గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో, వాటిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు తప్పనిసరి అయ్యాయి. రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) కు చెందిన ఫోరెన్సిక్ బృందాలు ఈ బృహత్తర గుర్తింపు ప్రక్రియను నిర్వహిస్తున్నాయి. బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఊరట కలిగించేందుకు ఈ బృందాలు అహోరాత్రులు శ్రమిస్తున్నాయి. ఈ నెల 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అదుపుతప్పి సివిల్ ఆసుపత్రి బి.జె. మెడికల్ కళాశాల సమీపంలోని జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమాన ప్రయాణికులు, నేలపై ఉన్న నివాసితులు సహా 260 మందికి పైగా మరణించారు. ఒక ప్రయాణికుడు మాత్రం గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదం వల్ల సమీప ప్రాంతాల్లో, ముఖ్యంగా అక్కడి వైద్య విద్యార్థుల వసతి గృహాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

# ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

## సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైంది

ఇంటర్నెట్‌డెస్క్: ఇజ్రాయెల్‌పై అత్యాధునిక క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ ప్రకటించింది. ఆ దేశానికి చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని తెలిపింది. ఆదివారం ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో హాజ్ ఖాస్సీం గైడెడ్ బాలిస్టిక్ మిసైల్‌ను వినియోగించారు. ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదా మే 4న ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తమ వద్ద సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైందని ప్రకటించారు. అది అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ వీటిని కూడా వినియోగిస్తోంది. ఈ సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది. దీని వార్ హెడ్ తన గమనాన్ని మార్చుకోగలదని.. అందుకే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదిస్తుందని వెల్లడించింది. దీనికి ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ జనరల్ ఖాసిం సులేమానీ పేరు పెట్టినట్లు చెప్పింది. కాకపోతే దీనిని కచ్చితంగా ఏ ప్రదేశంపై ప్రయోగించిందో మాత్రం వెల్లడించలేదు. నిన్న రాత్రి ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో 200 మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. బెట్‌యాప్ ప్రాంతంలో దాదాపు 35 మంది ఆచూకీ గల్లంతైందని ఆ దేశ మీడియా పేర్కొంది.

ఇరాన్‌తో పోరు రోజుల్లో ముగిసేదికాదు: అమెరికా

ఇరాన్‌తో మొదలైన సంక్షోభం రోజుల్లో ముగిసే విషయం కాదని అమెరికా శ్వేతసౌధం, ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారు. దీనికి కొన్ని వారాల సమయం పట్టొచ్చన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌కు అమెరికా అనుమతి పరోక్షంగా లభించినట్లు వారు పేర్కొన్నారు.

# నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ మంత్రి పొంగులేటి

ఖమ్మం: ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.

# పుణెలో ఘోర ప్రమాదం

## నదిలో కూలిన వంతెన.. అనేక మంది గల్లంతు!

ఇంటర్నెట్ డెస్క్: పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్

హైదరాబాద్: తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రశ్నించే తత్వానికి ప్రాధాన్యం

తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల విధులు

సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు.

యువత పాత్ర

యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.

## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన కేంద్ర అధికారులు

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాంల నిర్మాణాలను కేంద్ర జల సంఘం బృందం నిన్న పరిశీలించింది. కేంద్ర జల సంఘం సభ్యుడు యోగేశ్ పైథాంకర్, చీఫ్ ఇంజనీర్ హెచ్.ఎస్. సెనెగర్, ప్రాజెక్టు అథారిటీ చీఫ్ ఇంజనీర్ రమేశ్ కుమార్ బృందం తొలుత ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకుని ప్రాజెక్టు నమూనాను పరిశీలించింది. అనంతరం ప్రాజెక్టు నిర్మాణంలో సీపేజీ నివారణ కోసం నిర్మిస్తున్న బట్రస్ డ్యాం, డయాఫ్రం వాల్, గ్యాప్-1 నిర్మాణ పనులను, ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు, స్పిల్ వే ప్రాంతాలను, కాంక్రీట్ మిక్సింగ్ ల్యాబ్ లను పరిశీలించింది. కేంద్ర జల సంఘం బృందానికి సీఈ కె. నరసింహమూర్తి, ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈలు బాలకృష్ణ, శ్రీనివాస్ సంబంధిత వివరాలను తెలిపారు. ఈ బృందం పలు విషయాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి, పనులు జరుగుతున్న తీరు, తదితర విషయాలను అడిగి తెలుసుకుంది. ప్రస్తుతానికి నిర్మాణానికి ఆటంకం లేదని, భవిష్యత్తులో వరద వస్తే ఎలా అని సి.డబ్ల్యు.సి. బృందం సందేహం వ్యక్తం చేయగా, వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ఎలాంటి ప్రతిబంధకం ఎదురు కాకుండా ఉండేలా 19 మీటర్ల ఎత్తులో వరదను తట్టుకునేలా చర్యలు తీసుకున్నామని, ఇది 20 నుంచి 22 మీటర్లకు చేరుకున్నా పనులు సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. జులై నుంచి గోదావరి వరద ప్రవాహం పెరిగినా అక్టోబర్ చివరి నాటికి తగ్గిపోతుందని ఇంజనీర్లు వివరించారు.

## జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది..

# రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

మొదటి పేజి తరువాయి




"తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది" అంటూ ఎద్దేవా చేశారు.

# ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించేది లేదు

అమరావతి: ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని, జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి, వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై నిన్న ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్లు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని సీఎం అన్నారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడులవర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌక ధరల దుకాణాలను పెంచడం, నగదు లేదా కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.



ప్రజాభిప్రాయం ఇలా

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది, పర్వాలేదని 23.1 శాతం మంది చెప్పారన్నారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారన్నారు. ఆస్పత్రి సేవలు క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారని చెప్పారు. ఆలయాలలో సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బాగుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావుందని భక్తులు చెప్పారన్నారు. ఏపీఎస్ఆర్టీసీలో శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బాగుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారన్నారు. దీపం-2లో ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారని అధికారులు వివరించారు. నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బాగుందని 73.8 శాతం చెప్పారన్నారు. ఎరువుల లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారన్నారు. సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం, తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం, పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్‌లో స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారన్నారు. ఇసుక రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, రెవెన్యూ ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం, పంచాయతీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం, ఎన్టీఆర్ వైద్య సేవ అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా అవినీతి లేదని 78.5 శాతం తెలిపారన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

హైదరాబాద్: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

# ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి



మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు. పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ఆదివాసీల నివాసాలకు నిర్మాణ సామాగ్రి
# అందజేసిన జెకెసిటి చైర్మన్ జమాల్ ఖాన్



ఎటపాక జనం రిపోర్టర్:వి ఆర్ పురం మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామపంచాయతీ గుర్రంపేట గ్రామంలో మతిస్థిమితం లేని ఓ ఆదివాసి అభాగ్యురాలి ఇంటి నిర్మాణానికి మరియు రామవరం గ్రామంలో అగ్ని బాధిత కుటుంబానికి జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రిని రెండు కుటుంబాల వారికి ఆదివారం అందజేశారు. గుర్రంపేట గ్రామంలో




మతిస్థిమితం లేని మడకం రమణమ్మ అనే ఆదివాసి మహిళకు ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు సిమెంట్ పైపులు అందజేశారు. తల్లి కొడుకులు మతిస్థిమితం లేక నిస్సహాయ స్థితిలో ఉన్నారు. గ్రామస్తులు అభ్యర్థన మేరకు జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందజేశారు. అదేవిధంగా రామవరం గ్రామానికి చెందిన సోలా నరసింహారావు అనే గిరిజనుడు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోవడంతో నిలువ నీడ లేకుండా పోయింది. గ్రామస్తులు జమాల్ ఖాన్ను ఇంటి నిర్మాణ సామాగ్రి అందజేయాలని విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి స్వయాన తన వాహనంలోనే సిమెంట్ రేకులు ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుంచ నాగయ్య ముత్తయ్య. జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్కే షాజహాన్. నాయకులు ఏం డి జహంగీర్. పీ.సాల్మన్ రాజు, నటరాజు, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

# నా బాల్య స్నేహితుడు మంత్రి కావడం సంతోషంగా ఉంది.....

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....





రామగుండం:జనం రిపోర్టర్: రామగుండం:జూన్ 15. తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్.రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాటలతో నృత్యాలు చేస్తూ జనజాతర మధ్య మంత్రి రాక గోదావరిఖని కి సందడిగా మార్చింది, ప్రజల్లో ఉత్సాహం నాయకుడు పై నమ్మకం కనిపించాయి.తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ నాయకులు, సింగరేణి ప్రాంత బిడ్డ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తొలిసారి రామగుండంకు విచ్చేసిన సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి, ఆయనకు స్వాగతం తెలియజేశారు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రిగా మా రామగుండం నియోజకవర్గం కి రావడం సంతోషకరంగా భావిస్తున్ననని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రామగుండం నియోజకవర్గం ప్రత్యేక స్థానం దక్కించుకోవాలని స్థానిక నాయకుల నిబంధన ప్రజల సహకారం ద్వారా మన ప్రాంతం అభివృద్ధి సాధ్యమవుతుంది, మన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సందర్భంగా మన ప్రాధాన్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు.మంత్రివర్యులు మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి, అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని, మౌలిక వసతులు మెరుగుదల యువతకు ఉపాధి అవకాశాలు విద్యా, ఆరోగ్యారంగంలో సరైన ప్రాణాలిక అమలుతో మేము ముందుకు పోతాము ముఖ్య మంత్రి దర్శనంలో అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, అంతర్గాం మండలం, పాలకుర్తి మండలం, సీనియర్ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ గారి చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు వరంగల్ అందుకున్న పోలీస్ కమిషనర్



వరంగల్ (జనం రిపోర్టర్)అత్యధిక సంఖ్యలో రక్తదానాన్ని చేసేందుకు ప్రోత్సాహించినందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్నారు.ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపిఎస్ హై బ్లడ్ డోనార్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు.

# జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

అత్యంత శక్తి వంతం వైసీపీ సోషల్ మీడియా..

కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లండి

గత వైసీపీ సంక్షేమపాలనకు..ప్రస్తుత కూటమి పాలనకు తేడాను ప్రజలకు వివరించండి..

కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండి...

మీరు ముందుకు వెళ్ళండి ..మీ వెంట నేను ఉంటా..

వైస్సార్సీపీ నేత మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్.



బుక్కరాయసముద్రం జనం రిపోర్టర్:శింగనమల నియోజకవర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి గ్రామంలో ఉన్న వైస్సార్సీపీ



కార్యాలయంలో జరిగింది. సింగనమల ఇన్చార్జి డాక్టర్ సాకే శైలజానాథ్ అధ్యక్షతన నియోజకవర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, మండల కన్వీనర్లు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశానికి వచ్చిన సోషల్ మీడియా కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.శైలజానాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రిని చేసుకుందామని వైస్సార్సీపీ నేత సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం యొక్క అసత్య ప్రచారాలను వెంటనే ఖండించి, సత్యాలను ప్రజలకు చేరవేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అరాచకాన్ని ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని, అవినీతిని, ప్రజలకు అందని వాగ్దానాలను ప్రచారంలో హైలైట్ చేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమీ ప్రభుత్వం ఏడాది పాలనలో శాంతి-భద్రతలు క్షీణించాయి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయి. ప్రభుత్వం, పోలీసులు కేసుల దర్యాప్తు చేయడంలో విఫలమయ్యారు.. వైస్సార్సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అరాచకాన్ని పెంచుతున్నారు. ఈ పరిస్థితులు రాష్ట్రంలో అరాచక పాలనకు దారితీస్తున్నాయి. ప్రజలు భద్రత, న్యాయం కోసం ఆశలు కోల్పోతున్నారన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి తప్పుడు ప్రచారాన్ని సాక్ష్యాలతో ఖండించాలి. గత ప్రస్తుత పాలనల మధ్య తేడాను ప్రజలకు వివరించండి. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల ప్రయోజనాలను, ప్రజలకు అందిన మంచి ఫలితాలను హైలైట్ చేయాలన్నారు.సోషల్ మీడియా కార్యకర్తల పాత్ర కీలకంప్రతి కార్యకర్తు తన వాట్సాప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్ వంటి ప్లాట్ఫారమ్లలో క్రియాశీలకంగా ఉండాలి. ప్రతి ఒక్కరూ ఇంఫ్లుయెన్సర్‌గా మారాలి, తన ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సరైన సమాచారం అందించాలి. 2029లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి పట్టుదల ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్తు తన పాత్రను దృఢంగా నిర్వహించాలని, నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారుమీరు ముందుకు వెళ్లండి, మీ వెంట నేను ఉంటాను.మీరు ముందుకు వెళ్లండి, మీ వెంట నేను ఉంటా. 2029లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీకి కీలక బలం. వారి కృషి, పార్టీ గుర్తింపు ఇస్తుంది. ఏ పరిస్థితిలోనైనా సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. 2029లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ వైస్సార్సీపీ సోషల్ మీడియా ఇంఛార్జ్, మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం
# అత్యంత శక్తి వంతం వైసీపీ సోషల్ మీడియా..

కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లండి

గత వైసీపీ సంక్షేమపాలనకు..

ప్రస్తుత కూటమి పాలనకు తేడాను ప్రజలకు వివరించండి..

కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండి...

మీరు ముందుకు వెళ్ళండి ..

మీ వెంట నేను ఉంటా..వైస్సార్సీపీ నేత మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్.

బుక్కరాయసముద్రంజనం రిపోర్టర్:శింగనమల నియోజకవర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి గ్రామంలో ఉన్న వైస్సార్సీపీ కార్యాలయంలో జరిగింది. సింగనమల ఇన్చార్జి డాక్టర్ సాకే శైలజానాథ్ అధ్యక్షతన నియోజకవర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, మండల కన్వీనర్లు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశానికి వచ్చిన సోషల్ మీడియా కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.శైలజానాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రిని చేసుకుందామని వైస్సార్సీపీ నేత సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం యొక్క అసత్య ప్రచారాలను వెంటనే ఖండించి, సత్యాలను ప్రజలకు చేరవేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అరాచకాన్ని ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని, అవినీతిని, ప్రజలకు అందని వాగ్దానాలను ప్రచారంలో హైలైట్ చేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమీ ప్రభుత్వం ఏడాది పాలనలో శాంతి-భద్రతలు క్షీణించాయి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయి. ప్రభుత్వం, పోలీసులు కేసుల దర్యాప్తు చేయడంలో విఫలమయ్యారు.. వైస్సార్సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అరాచకాన్ని పెంచుతున్నారు. ఈ పరిస్థితులు రాష్ట్రంలో అరాచక పాలనకు దారితీస్తున్నాయి. ప్రజలు భద్రత, న్యాయం కోసం ఆశలు కోల్పోతున్నారన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి తప్పుడు ప్రచారాన్ని సాక్ష్యాలతో ఖండించాలి. గత ప్రస్తుత పాలనల మధ్య తేడాను ప్రజలకు వివరించండి. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల ప్రయోజనాలను, ప్రజలకు అందిన మంచి ఫలితాలను హైలైట్ చేయాలన్నారు.సోషల్ మీడియా కార్యకర్తల పాత్ర కీలకంప్రతి కార్యకర్తు తన వాట్సాప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్ వంటి ప్లాట్ఫారమ్లలో క్రియాశీలకంగా ఉండాలి. ప్రతి ఒక్కరూ ఇంఫ్లుయెన్సర్‌గా మారాలి, తన ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సరైన సమాచారం అందించాలి. 2029లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి పట్టుదల ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్తు తన పాత్రను దృఢంగా నిర్వహించాలని, నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారుమీరు ముందుకు వెళ్లండి, మీ వెంట నేను ఉంటాను.మీరు ముందుకు వెళ్లండి, మీ వెంట నేను ఉంటా. 2029లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీకి కీలక బలం. వారి కృషి, పార్టీ గుర్తింపు ఇస్తుంది. ఏ పరిస్థితిలోనైనా సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. 2029లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ వైస్సార్సీపీ సోషల్ మీడియా ఇంఛార్జ్, మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## కమీషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్ లో
# పరిష్కరించిన 13,048 కేసులు...

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా...



రామగుండంజనం రిపోర్టర్: రామగుండం:జూన్ 15. శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ( కాంఫౌండబుల్) ఇండియన్ పీనల్ కోడ్ కేసులు 536 పరిష్కరించబడ్డాయి.విపత్తు నిర్వహణ కేసులు 1432 పరిష్కరించబడ్డాయి, పెట్టి కేసులు 56 పరిష్కరించబడ్డాయి, ఇ-పెట్టీ కేసులు 8568 పరిష్కరించబడ్డాయి, డ్రంక్ డ్రైవ్ కేసులు 2456 పరిష్కరించబడ్డాయి,మొత్తం13,048 కేసులు పరిష్కరించబడ్డాయి. సైబర్ నేరాల కు సంబందించి రామగుండం కమిషనరేట్ పరిధిలో 78 కేసులలో బాధితులకు రిఫండ్ అయినా మొత్తం- 13,08,684/-,సి సి పి ఎస్, పోలీస్ స్టేషన్ రామగుండంలో నమోదైన 2 కేసులలో బాధితులకు తిరిగి రిఫండ్ అయినా మొత్తం - 4,57,610/-, మొత్తం సైబర్ నేరాలకు సంబంధించి బాధితులకు తిరిగి రిఫండ్ అయినా మొత్తం డబ్బులు రూ.17,66,294/- చేయడం జరిగింది అని రామగుండము పోలీస్ కమీషనర్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి, రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు, త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తి లకు , జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు, పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ, లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు , సిబ్బంది తదితరులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

## బిసి పొలిటికల్ జేఏసీ మొయినాబాద్
# మండల్ అధ్యక్షునిగా కావలి శ్రీధర్

- సజ్జన్ పల్లి గ్రామ అధ్యక్షునీగా రేనట్ల రాకేష్ గౌడ్
- అప్పరెడ్డిగూడ గ్రామ అధ్యక్షునిగా కొండ్యాయల శరత్ కుమార్
- నియామక పత్రాలు అందించిన రేనట్ల మల్లేష్ గౌడ్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ మొయినాబాద్జనం రిపోర్టర్:బీసీ పొలిటికల్ జేఏసీ మొయినాబాద్ మండల్ అధ్యక్షుడిగా మొయినాబాద్ మండల్ అప్పారెడ్డి గూడ గ్రామానికి చెందిన కావలి శ్రీధర్ కి, సజ్జన్ పల్లి అధ్యక్షుడిగా మొయినాబాద్ మండల్ సజ్జనపల్లి గ్రామానికి చెందిన రేనట్ల రాకేష్ గౌడ్ కి, అప్పరెడ్డిగూడ గ్రామ అధ్యక్షునీగా మొయినాబాద్ మండల్ అప్పారెడ్డి గూడ గ్రామానికి చెందిన కొండ్యాయల శరత్ కుమార్ ని నియమిస్తూ, రంగారెడ్డి జిల్లా పొలిటికల్ యువజన జేఏసీ ఉపాధ్యక్షుడు రేనట్ల మల్లేష్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రేనట్ల మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ బీసీల రాజ్యాధికారం లక్ష్యంగా అన్ని మండలాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలను అభ్యర్థులను సిద్ధం చేయాలని సూచించారు మాపై నమ్మకంఉంచి .ఈ బాధ్యతలు అప్ప చెప్పిన రంగారెడ్డి జిల్లా బీసీ పొలిటికల్ యువజన జేఏసీ ఉపాధ్యక్షుడు రేనట్ల మల్లేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు .

## పీసీసీ ప్రధాన కార్యదర్శి గా నియమితులై దుద్దిల్ల శ్రీను బాబు కి శుభాకాంక్షలు తెలియజేసిన..అలువాల రాజేందర్....



రామగుండంజనం రిపోర్టర్: రామగుండం:జూన్ 15. పీసీసీ ప్రధాన కార్యదర్శి గా నియమితులై మొదటి సారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చిన దుద్దిల్ల శ్రీను బాబు ని కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన అలువాల రాజేందర్ బహుజన రక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా గ్రంధాల చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వారి వెంట కాశిపాక ప్రశాంత్, ఏదునూరి విజయ్,సాయి రామ్,సంజీవ్,భాస్కర్, గణేష్, మనోజ్, ప్రకాష్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు...



రామగుండంజనం రిపోర్టర్: రామగుండం:జూన్ 15. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిపిసి లోని పలు డివిజన్లోని అధ్యక్షులు, ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో... ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర మంత్రిగా మొట్ట మొదటి సారిగా గోదావరిఖని కి వచ్చిన సందర్భంగా, ఎన్టిపిసి లోని పలు డివిజన్ లో నుండి మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కార్పొరేషన్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఎన్ టి పి సి కి చెందిన డివిజన్ల అధ్యక్షులు శాలువాతో సన్మానించి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చకుర్తి రమేష్ ,మూడోవ డివిజన్ అధ్యక్షులు లంబు కిషన్ రెడ్డి, ఈదునూరి మల్లేష్, నాల్గవ డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్, అధ్యక్షులు ఈదునూరి రవి, మెరుగు అభిషేక్ తో పాటు, పలు డివిజన్ లోని మహిళా అధ్యక్షురాలు, కార్యకర్తలు, రెండవ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ డా.భూంరెడ్డి కి నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు....



రామగుండంజనం రిపోర్టర్: రామగుండం:జూన్ 15. కరీంనగర్ జిల్లాకి చెందిన ప్రముఖ డాక్టర్. భూంరెడ్డి ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడంతో ఆదివారం రోజున కరీంనగర్ లోని వారి నివాసానికి వెళ్లి, భూంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢసానుభూతి, సంతాపన్ని తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సయ్య, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు చిలుక సతీష్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ డాక్టర్ భూమ్ రెడ్డి సేవలు మరువలేనివి...



చిగురుమామిడి(జనం రిపోర్టర్) :ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి జనరల్ సర్జరీగా పేరుగాంచి, ఎంతోమంది పేదలకు వైద్యం అందించిన వొంటెరి భూమ్ రెడ్డి మృతి చాలా బాధాకరమని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో భూమిరెడ్డి సంతాప సభను రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ డాక్టర్ గా భూమ్ రెడ్డి అందించిన సేవలను ప్రజలకు వివరించారు.మొదటి ప్రధానమంత్రి నెహ్రూ



కు సైతం భూమ్ రెడ్డి వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు.ఇతర దేశాల నుంచి ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కరీంనగర్ కేంద్రంగా వైద్య సేవలు అందించారని చెప్పారు. రేకొండలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ చాడ శోభ కుటుంబాన్ని రెడ్డి ఐక్యవేక సంఘం నాయకులు పరామర్శించి,వారి మృతికి గల కారణాలను వారి కుమారులైన శ్రీధర్ రెడ్డి,మురళీధర్ రెడ్డిని అడిగి తెలుసుకుని ఓదార్చారు.ఈ సంతాప సభలో రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కాంతాల మహిపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షుడు సందిరాజు రెడ్డి,జంగ రాజిరెడ్డి,పూల లచ్చిరెడ్డి,ఇంద్రసేనారెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,లంబాడిపల్లె రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లాల మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మోరపల్లి సంపత్ రెడ్డి, కర్ర అశోక్ రెడ్డి,కాటం తిరుపతిరెడ్డి,రేకుల శంకర్ రెడ్డి, వెంకట రమణారెడ్డి,పన్యాల దశమంత రెడ్డి,సాగర్ రెడ్డి,శ్యామకూర రాజిరెడ్డి,శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుకైనా చదలు పడుతుందేమో కానీ తంగిరాల ప్రభాకరరావు నిజాయితీకి చదలు లేవు

### ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, జూన్ 15 : మాజీ శాసనసభ్యులు స్వర్గీయ దివంగత తంగిరాల ప్రభాకరరావు 11వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి ఉమ్మడి కృష్ణాజిల్లా కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం , తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) , బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మరియు కూటమి నేతలతో కలిసి నందిగామ పట్టణం రైతుపేట సెంటర్ నందు తంగిరాల ప్రభాకరరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. పోరాటాల పురిటి గడ్డ అయినా పరిటాల గ్రామంలో 1950వ సంవత్సరం మే 1న షడ్రక్ సుందరమ్మ దంపతులకు నాన్న 9వ సంతానంగా జన్మించారు మొత్తం పదిమంది సంతానం నాన్న చిన్ననాటి నుంచి కూడా లాయర్ కావాలని చాలా ఉన్నతంగా ఉండాలని అనునిత్యం పరితపించేవారు, ఆనాటి పరిస్థితుల దృష్ట్యా చాలామంది నాన్న ఉన్నత ఆలోచనలను హాస్యాస్పదంగా తీసుకునే



వారు. వృత్తి రీత్యా తాతయ్య చెప్పులు కుట్టేవారు. ఇంతింతై వటుదింతై అన్న చందంగా నాన్న లాయర్ విద్యను అభ్యసించి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపీపీగా, జడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా నందిగామ నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలు నాకన్నా మీకే ఎక్కువ సుపరిచితం. నాన్న కుటుంబ సభ్యుల కన్నా ఎక్కువగా ప్రజాక్షేత్రంలో ప్రజలతోనే మమేకమై ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. పేద విద్యార్థులు ఎక్కడ కనిపించినా చదువుకోవాలి చదువుకోండి అంటూ జేబులో ఎంత డబ్బు ఉన్న వారికి ఇచ్చేవారు లేదా ఆయన వద్ద లేకున్నా పక్క వారి వద్ద తీసుకుని పేద విద్యార్థులకు ఇచ్చేవారు. నాన్న ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్న ప్రజా సమస్యలపై గళం విప్పి ఆయన స్వరం వినిపించేవారు.నాన్న చనిపోయే నాటికి మాకు ఐదు లక్షల అప్పు ఉంది నాన్న హఠాన్మరణంతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన నన్ను మీ తోబుట్టువు, ఆడపడుచులా ఆదరించి ముందుండి నడిపించారు. 2019-24 లో రాక్షస పాలనలో ఎన్నో ఆటంకాలు ఇబ్బందులకు గురిచేసిన ఎదుర్కొని నిలబడ్డాం ఆనాటి కీచకులు నాన్న పేరును రూపుమాపాలని అభివృద్ధి అనే ముసుగులో నాన్న విగ్రహాన్ని మున్సిపల్ టాయిలెట్స్ వద్ద పడేశారు. నాతో పాటు మీరు కూడా మేము సైతం అంటూ న్యాయపోరాటాలు చేసాం నిలబడ్డాం నాన్న విగ్రహాన్ని కాపాడుకుంటూ వచ్చాం.2024లో దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమిని రాష్ట్రమంతక భారీ మెజారిటీలతో గెలిపించగా నందిగామ నియోజకవర్గం నుంచి 27,395 ఓట్ల అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ ప్రజలు మళ్ళీ నన్ను అసెంబ్లీకి పంపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ,పితృ సమానులు నారా చంద్రబాబునాయుడు మా కుటుంబంపై ఆయనకున్న విధేయత, గౌరవంతో నన్ను ప్రభుత్వ విప్ గా నియమించడం జరిగినది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మా కుటుంబం ఆజన్మాంతం రుణపడి ఉంటాము. మీ అందరి సహకారం సమిష్టి కృషితో ఈరోజు ప్రభుత్వ విప్ గా ఎమ్మెల్యేగా మీ ముందు నిలబడ్డాను. గత వైసిపి పాలకుల దుర్మార్గపు చర్యలను శాశ్వతముగా మట్టుపెట్టి నాన్న విగ్రహాన్ని నందిగామ పట్టణం రైతుపేట సెంటర్ నందు నందిగామ నియోజకవర్గ దేవుడు దేవినేని వెంకటరమణ విగ్రహం పక్కనే ఆవిష్కరణ చేసుకోవడం చాలా సంతోషం.ఇంతటి బృహత్కర కార్యక్రమానికి తోడ్పాటునిచ్చి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల కూటమి నేతలు కార్యకర్తలు, అభిమానులు పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు..

### నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...

### ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...




చిగురుమామిడి(జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట ప్రభుత్వ పాఠశాల 1999-2000వ 10వ తరగతికి చెందిన దాదాపు 70మంది పూర్వ విద్యార్థులు 25సంవత్సరాలకు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని పెద్ద ఎత్తున సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే



కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు రాజిరెడ్డి,లింగారెడ్డి,హరికిషన్, అంజిరెడ్డి, శ్రీవాణి,పూర్వ విద్యార్థులు సిద్దుల సుదర్శన్ యాదవ్,చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ మక్బుల్ పాషా, బోయిని సంపత్,గుళ్ల కిష్టయ్య, బత్తిని వెంకటేశ్వర్, కూతురు రాజిరెడ్డి, కర్నాల శ్రీనివాస్,గుళ్ళ తిరుపతి,కూతురు శ్రీకాంత్ రెడ్డి,దామ శ్రీనివాస్,బుర్ర రాజు, బుర్ర శ్రీనివాస్,జాగిరి కుమార స్వామి,చంద్రశేఖర్,గూల్ల శ్రీకాంత్, బత్తిని శ్రీను,రజిత,జోష్ణ,వీరవనిత,సుజాత,అనిత,సరళ, శ్రీలత సబిత,తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రమైన నిజాంపట్నం మోగదారమ్మ కాలనీలో రోడ్లపై వర్షపు నీళ్ళు



రేపల్లె (జనం రిపోర్టర్)మండల కేంద్రమైన నిజాంపట్నం మగధారమ్మ కాలనీలో గత రెండు రోజులు కురుసిన వర్షాల కారణంగా డొంక రోడ్లపై విపరీతంగా నిలిచిన వర్షపు నీరు గత ప్రభుత్వంలో అయినట్టు పోయినట్టు కొన్ని రోడ్ల వరకే సీసీ రోడ్లు వేయడం జరిగింది. మిగిలిన సగం రోడ్లు పైగా రోడ్లకు నోచుకోని పరిస్థితి కాలినివాసులు ఆ నీటిలో నడవలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు జూన్ 12 నుండి స్కూలు ఓపెన్ అవటం వలన పిల్లలు స్కూళ్లకు వెళ్లలేని పరిస్థితి అదే కాలనీలో అంగన్వాడి సెంటర్ ఉండటం వలన చిన్న పిల్లల్ని అంగన్వాడీ సెంటర్ కి తీసుకెళ్లలేని దుస్థితి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రోడ్లను వేస్తారని కాలనీవాసులు అనుకున్నారు కానీ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలం అయినా మా గురించి మా కాలనీ రోడ్ల గురించి ఇంతవరకు పట్టించుకోలేదని కాలనీవాసులు బాధపడుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నాయకులు ఈ రోడ్లను ద్రైష్టిలో ఉంచుకొని వేస్తారని కాలిని వాసులముము విన్నవించుకొంటున్నా.

## లంబాడిపల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నిక...

### ఉపాధ్యక్షులుగా అనుమడ్ల కనకారెడ్డి,నల్లాల రాజిరెడ్డి..

### కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డిలు ఎన్నిక..



చిగురుమామిడి(జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులుగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు.ఆదివారం జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా అనుమండ్ల కనకరెడ్డి,నల్లాల రాజిరెడ్డి,కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా నాగెల్లి రాజిరెడ్డి డైరెక్టర్లుగా శ్యామకూర సంపత్ రెడ్డి,శ్యామకూర మోహనరెడ్డి,కాటం శ్రీనివాస్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామఅధ్యక్షులు పింగిలి సంపత్ రెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు రుణపడి ఉంటామని,ఐకమత్యంతో సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాంతాల మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంది రాజిరెడ్డి,మాజీ అధ్యక్షులు నల్లాల మధుసూదన్ రెడ్డి,మోరపల్లి సంపత్ రెడ్డి,రాజిరెడ్డి,కాట శ్రీనివాస్ రెడ్డి, అనుమల శ్రీకాంత్ రెడ్డి, జంగా రమణారెడ్డి,ఇంద్రసేనారెడ్డి,పింగిలి రాంరెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,బంగాళా రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## “జయసూర్య సీతాకుమారి దంపతుల పెళ్లి రోజును వెలిగించిన భోజన సేవా దీపం”



పొదిలి జనం రిపోర్టర్: హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ మధిర జయసూర్య గారు మరియు శ్రీమతి సీతాకుమారి గారు తమ వివాహ జీవితంలో మరో మైలురాయిని చేరుకున్న సందర్భంగా, ఓ అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. తమ వివాహ వార్షికోత్సవాన్ని సందడిగా కాకుండా, సార్థకంగా మార్చాలన్న పుణ్య సంకల్పంతో %-% వారు నిరుపేదలకు అన్నదాన రూపంలో తన ప్రేమను పంచుకున్నారు.వారి కుటుంబ సభ్యుల సహకారంతో, ఈరోజు పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నిరుపేదలకు మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమంలో నివాసిస్తున్న వృద్ధులకు అహారాన్ని అందజేయడం జరిగింది.ఈ సేవా కార్యక్రమాన్ని హెూప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రేమ, పరస్పర గౌరవం, మరియు సద్భావనలకు నిలువెత్తు నిదర్శనంగా ఈ కార్యక్రమం నిలిచింది.ఈ భాగస్వామ్యంతో భోజనం అందుకున్నవారు కేవలం ఆకలి తీరక, ప్రేమతో నిండిన అనుభూతిని పొందారు. ఈ సేవా కార్యక్రమం ఇతరులకు కూడా సేవా దృక్పథాన్ని ప్రేరేపించేలా ఉంది.వివాహం అనేది కేవలం ఇద్దరిని కలిపే బంధమే కాదు అది సమాజానికి సేవ చేసే ఒక అవకాశమూ అవుతుంది అన్న విషయాన్ని మధిర దంపతులు తమ చర్యల ద్వారా చాటి చెప్పారు.

## టి యు సి ఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/జనం రిపోర్టర్:జూన్ 21,22 వ తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ)తెలంగాణ రాష్ట్ర ప్రథమ మసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో మార్క్స్ భవన్ దగ్గర ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ను నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగింది.ట్రేడ్ యూనియన్ మహాసభలకు సంబంధించి జూన్ 21 వ తేదీన వేలాది మందితో కార్మిక ప్రదర్శన పెద్ద బహిరంగ సభ జరుగుతుంది. 22 వ రోజున ప్రతినిధుల సభ జరుగుతుంది.ఈ మహాసభలలో జాతీయ నాయకులు, రాష్ట్రనాయకులు పాల్గొంటారు. కనుక ఈ సభలకు జిల్లా నలుమూలలనుంచి అన్ని రంగాల కార్మికులు వేలాదిగా తరలి వచ్చి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలనీ కార్మిక వర్గాన్నికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఎ సామెలు, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ మాస్లామని, ఆనంద్, బి విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంచి నీటి ఉపరితల జలాశయాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించిన నగరపాలక సంస్థ.....





రామగుండంజనం రిపోర్టర్ :రామగుండం:జూన్ 15. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మంచి నీటి ఉపరితల జలాశయాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆదేశాల మేరకు ఆదివారం భీముని పట్నం లోని ఉపరితల జలాశయంతో పాటు, జలాశయం ఆవరణ లోని పరిసరాలను శుభ్రపరిచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రణాళికలో భాగంగా నగరంలోని మిగిలిన ఉపరితల జలాశయాలను కూడా శుభ్రపరుస్తామని నగర పాలక సంస్థ డి ఇ ఇ జమీల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## హెూప్స్ ఫౌండేషన్ అమ్మ దీవెనకు అందిన మొదటి ఆశీర్వాదం




జూన్ 15 పొదిలి జనం రిపోర్టర్:ఒక కొత్త సంకల్పం, ఒక శుద్ధ హృదయంతో ప్రారంభమైన అమ్మ దీవెన ఫౌండేషన్ అనాథలు, వృద్ధులు, దివ్యాంగుల సేవకు అంకితమవుతుందని ప్రకటించిన మొదటి రోజునుంచే, ఆ ప్రయాణంలో తోడుగా నిలిచింది ఒక గొప్ప సేవా సంస్థ హెూప్స్ ఫౌండేషన్.సేవలో ముందుండే, సహకారంలో వెనుకబడని హెూప్స్ ఫౌండేషన్ వారు అమ్మ దీవెన ఫౌండేషన్ ప్రారంభమైన మొదటి నెల నుండే ప్రతి నెలా ఆత్మీయంగా సరుకులను అందిస్తూ, “మనవాడు ముందుకెళ్తే మనమే సంతోషపడాలి” అన్న దృక్కోణంతో నిలిచారు. ప్రారంభం నుండే సహాయం చేస్తున్న హెూప్స్ ఫౌండేషన్ సభ్యులు ప్రతినెల లాగానే ఈ నెల కూడా అనగా జూన్ 2025 తేదీన కూడా తన మానవత్వాన్ని చాటుకున్నారు అమ్మ దీవెన ఫౌండేషన్ ముందుకు నడవడానికి మరియు భోజనం కార్యక్రమం అందువడానికి ఒక నెలకి సరిపడా పూర్తి సరుకులను హెూప్స్ ఫౌండేషన్ అందజేయడం జరిగిందిఇది కేవలం సహాయం కాదు, ఒక కొత్త ఫౌండేషన్‌కు ధైర్యం, మద్దతు, ఒక ఆశ చూపే అద్భుతమైన మానవతా ఉదాహరణ. హెూప్స్ ఫౌండేషన్ వారు చూపిస్తున్న ఈ విశ్వాసం వల్లే అమ్మ దీవెన ఫౌండేషన్ వారు మొదటి రోజునుంచే ధైర్యంగా సేవా కార్యాచరణలో అడుగులు వేయగలిగారు.హెూప్స్ ఫౌండేషన్ఇది ఒక పేరు కాదు,ఇది సేవకి నిలిచే నిలువెత్తు ఉదాహరణ.ఇది వడివడిగా మానవత్వాన్ని పంచే స్ఫూర్తి.ఇది కొత్తగా సేవ ప్రారంభించిన ప్రతి ఆశయం వెనుక నిలిచే సత్యమైన అండ.ఈ సమష్టి ప్రయత్నం వల్ల అనేకమంది ఆకలితో కుదేలవుతున్న నిరుపేదలు, వృద్ధులు ఈరోజు ఆకలి తీరిన కడుపుతో, ఆత్మ తృప్తితో నిద్రపోతున్నారు. ఇది కేవలం ఆహారం కాదు ఇది ప్రేమ, అక్కర, దయ, దైవత్వం కలిపిన ప్రసాదం.అమ్మ దీవెన ఫౌండేషన్ హృదయపూర్వకంగా హెూప్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తోంది. మొదటి అడుగు వేస్తున్న వారికి పక్కన నిలిచిన మీ చేతి పట్టుదలే, మాకు ఆశ, మాకు బలం.

## దివంగత నేత సాయిచంద్ విగ్రహ ఏర్పాటు కోసం స్థల పరిశీలన



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్:దివంగత నేత రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ విగ్రహ ఏర్పాటు కోసం ఆదివారం ఆయన సతీమణి మాజీ రాష్ట్ర గిడ్డంగుల చైర్పర్సన్ రజిని సాయి చంద్ విగ్రహ ఏర్పాటు కోసం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సాయి చందు అమరచింత లో పుట్టడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఆయన జన్మస్థలమైన అమరచింతలో విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 29న సాయిచంద్ విగ్రహం ఆవిష్కరిస్తామని విగ్రహావిష్కరణ కోసం కేటీఆర్ లేదా హరీష్ రావు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముదిరాజు రమేష్, పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్సూరాబాద్, మహావీర్ హరిణి వనస్థలి పార్కులో రన్ నిర్వహణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!



జనం రిపోర్టర్:మన్సూరాబాద్, మహావీర్ హరిణి వనస్థలి పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6%ఖ% రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా %ఙఖీ% సుధాకర్ రెడ్డి, బీట్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, సింగర్ నల్గొండ గద్దర్ నర్సిరెడ్డి విచ్చేసి వాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యం పై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు కూడా ఇదొక మంచి ఆరంభమని పేర్కొన్నారు. అనంతరం 6రన్ లో పాల్గొన్న సభ్యులకు మెడల్స్ ను బహుమతిగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు సెక్టార్ల చెప్పు. సీఐ,లు, లు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతుల విక్రమ్ రెడ్డి, సునీత రెడ్డి, జగదీష్ యాదవ్,కృష్ణ, కార్తీక్, విశ్వనాథ్, రఘు యాదవ్, చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పానికి అందరూ సహకరించాలి.. ఆరె





పొన్నూరు జూన్ 15. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ చేబ్రోలు గ్రామంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గస్థాయి బిజెపి శ్రేణుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆరె వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాలలో పాలనలో సుపరిపాలన ,సేవా, సంక్షేమ పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రపంచ యావత్తు భారత వైపు చూస్తుందని భారతదేశం అన్ని రంగాలలో ముందంజలో ఉందని అన్నారు. భారతదేశ అభివృద్ధి సంకేతం గా వికసిత్ భారత్ కార్యక్రమాలు ప్రధాన మోదీ ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యాలు, సేవా కార్యక్రమాలు ,అభివృద్ధి తదితర 18 అంశాలపై కార్యక్రమంలో వివరించారు. ప్రధాని మోదీ కలలు సహకారం చేసేందుకు వికసిత్ భారత్ కార్యక్రమానికి అందరు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో చేబ్రోలు మండల బిజెపి అధ్యక్షుడు నారి శెట్టి శ్రీరామచంద్రమూర్తి మండల ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి చంద్రశేఖర్, పాలడుగు శ్రీనివాస్ ,అద్దంకి సుభాష్ నాయుడు, ఆళ్ల వెంకటరెడ్డి ,జూటూరి మురళి ,నాగేశ్వరరావు, బడే హరి, ధూపం శివశంకర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్ జనం రిపోర్టర్ (జూన్ 15).వరంగల్ పశ్చిమ, జూన్ 15: నియోజకవర్గంలోని 52వ డివిజన్ రాంనగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల కల కలవరంగా ఉండకూడదని ప్రజల కలలు సాకారం కావాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా పేదవారి గృహావసరాలు తీరనున్నాయి. ఇందు కోసం సమయపాలన పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని తెలిపారు.ప్రతి ఇంట్లో వెలుగు ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం ప్రతి లబ్ధిదారునికి ఆశాజ్యోతి అవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్ గౌడ్,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బంక సరళ,బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ఉల్లా బేగ్,కాంగ్రెస్ నాయకులు సుగుణాకర్ రెడ్డి,గణేష్ యాదవ్,బాలు నాయక్,రవి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్యారెక్టర్ సర్టిఫికెట్ పేరుతో మానసిక ఇబ్బందులకు గురిచేసే విధానాన్ని ఎన్టిపిసి యాజమాన్యం మానుకోవాలి....



రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:జూన్ 15. ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను క్యారెక్టర్ సర్టిఫికెట్ పేరుతో మానసిక ఇబ్బందులకు గురిచేసే విధానాన్ని, మానుకోవాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా ఎన్టిపిసి జేఏసీ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఎన్టిపిసి యాజమాన్యం గతంలో ఇచ్చినట్టుగా ఆరు నెలల గేటు పాస్ ఇవ్వకుండా,14 రోజుల గేటు పాసులు జారీ చేస్తూ, స్థానిక ప్రజా ప్రతినిధుల వద్ద నుండి క్యారెక్టర్ సర్టిఫికెట్, (పీవీసీ) పోలీసు



వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకురావాలని, లేకుంటే 14 రోజుల గేటు పాస్ జారీ చేస్తామని కార్మికులను మనోధైర్యం కోల్పోయే విధంగా, ఇబ్బందులకు గురి చేసే విధానం మానుకోని, గత అగ్రిమెంట్ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా కార్మికులకు ఆరు నెలల గేటు పాసు జారీ చేయాలని, యాజమాన్యాన్ని జేఏసీ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కార్మికులు ఎవరు కూడా యాజమాన్య బెదిరింపులకు భయపడి, క్యారెక్టర్ సర్టిఫికెట్ (పీవీసీ) తీసుకురావాల్సిన అవసరం లేదని తెలియజేశారు.ఎన్ టి పి సి యాజమాన్యం గతంలో చేసుకున్న అగ్రిమెంట్ ను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, కొత్త కొత్త విషయాలు తెరపైకి తెస్తూ, కార్మికులు మనోధైర్యం కోల్పోయే విధంగా, మానసిక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం గత అగ్రిమెంట్ ప్రకారం సీనియర్ కార్మికులకు, ఐటిఐ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, డిపెండెంట్ కార్మికులకు పూర్తి అలవెన్సులు చెల్లించాలని, 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికులను 65 సంవత్సరాల వరకు విధుల్లో కొనసాగించాలని, మెడికల్ టెస్టుల పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేయకుండా, ఎన్ టి పి సి హాస్పిటల్ లోనే కార్డియాలజిస్ట్ డాక్టర్ ను నియమించి, స్థానికంగానే పరీక్షలను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.జేఏసీ నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, భూమల్ల చందర్, ఇజ్జగిరి భూమయ్య, ఆర్ రాజమల్లయ్య, ఆర్ లక్ష్మణ్, డి సత్యం, చింతల సత్యం,ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన.... ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



జనం రిపోర్టర్, అనిల్ కుమార్, సిటీ ఇన్చార్జ్ (జూన్ 15 ):-ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదివారం తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్క యాంజాల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లకు సంబంధించి 74 మంది లబ్దిదారులకు 32లక్షల 16వేల 500రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల చారి, అబ్దుల్లాపూర్మెట్ మండల రైతు సహకార సంఘం డైరెక్టర్ రాజశేఖర్, తుర్కంజల్ మున్సిపల్ మాజీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 118 కన్వీనియన్స్ డీడ్ లను ఆపింది కాంగ్రెస్ నేత మధుయాష్కి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, జనం రిపోర్టర్ (జూన్ 15):-జీవో బోగోస్ అంటూ చేస్తున్న విష ప్రచారం తగదు.కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలు మానుకోవాలిచిత్తశుద్ధి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ సమస్యకు పరిష్కారం చూపాలి... ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అప్పటి బారాస ప్రభుత్వం ఎల్బీనగర్ ప్రజల భూ సమస్యల పరిష్కారం తీసుకువచ్చిన జీవో 118 ను ఆపింది కేవలం కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.యన్.రెడ్డి డివిజన్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడారు. ఎల్బీనగర్ లో రిజిస్ట్రేషన్ ల పరిష్కారం కోసం అప్పటి అధికారులు మంత్రి కేటీఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిస్థాయిలో చర్చించి గజానికి 250 రూపాయలు చెల్లించి కన్వీనియన్స్ డీ డ్ లు అందించామన్నారు. జనరల్ ఎలక్షన్స్ కోడ్ రావడంతో దరఖాస్తు చేసుకున్న వారిలో 25 శాతం మందికి అందించ లేకపోయామన్నారు 2020 లో అలాగే నూతన మున్సిపల్ చట్టం తెచ్చినప్పుడు జీవో 168/2020 కూడా సవరించడం జరిగింది.ఈ %+. ా%కూడదని పొందుపరిచారు.దీంతో 2009లో రిజిస్ట్రేషన్ మరియు ఇంటి పెర్మిషన్స్ ఆగిన తర్వాత ఇంటి అనుమతులు లేకుండా నిర్మించుకున్న వారికి కన్వినియన్స్ దీడ్స్ వచ్చిన కూడా రిజిస్ట్రేషన్ సమస్యలు తలెత్తాయి అన్నారు. కన్వీనియన్స్ డీ డ్ లు పొందినవారి కి ఇంటి అనుమతులు, గృహ రుణాలు, రిజిస్ట్రేషన్ లు కూడా జరుగుతున్నాయని తెలిపారు. జీవో బోగస్, మునుగోడు ఎన్నికల స్టంట్ అంటూ ప్రసారం చేస్తున్న మధుయాష్కి గౌడ్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి అని హితువు పలికారు. మోసం అయితే ఎల్బీనగర్ బాధిత కాలనీల ప్రజలకు భరోసా ఇచ్చి ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు ప్రజలకు న్యాయం న్యాయం చేయాలి కదా..? మీరు ఏ విధంగా బాధిత కాలనీ వాసులకు న్యాయం చేస్తారో ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు అని ప్రశ్నించారు.ప్రజా సమస్యల పట్ల నిజంగా శుద్ధి ఉంటే ప్రజలకు ఇబ్బందిగా ఉన్న జీవో నెంబర్ 168 ను సవరించాలి లేదా 168 జీవోను పూర్తిగా రద్దు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వినయంగా వినతి పత్రాలతో విజ్ఞప్తులు చేస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే మా విశ్వరూపం చూపిస్తాం సమస్య పరిష్కారం అయ్యేవరకు విశ్రమించానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు ప్రభుత్వం మెడలు వంచి అందరికీ కన్వీనియన్స్ డిడ్ లు అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అనీల్ చౌదరి మాధవరం నరసింహా రావు, సుమన్ గౌడ్, సుధాకర్ యాదవ్, సతీష్ గౌడ్, కాజా శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, రాఘవేందర్ రావు, బిక్షపతి,శశిధర్ రెడ్డి,బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఎస్కేడి నగర్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, బిఎన్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు పురషోత్తం రెడ్డి, జనరల్ సెక్రటరీ ధన్ రాజ్ వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, శ్రీపురం నార్త్ కాలనీ అధ్యక్షులు ముత్యం రావు శ్రీరాం నగర్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 2 అధ్యక్షులు మహేందర్ రెడ్డి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం చైర్మన్ సోమి రెడ్డి టెంపుల్ కన్వినర్ వెంకటేశ్వర్ రావు, బి ఏన్ రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నవీన్, శ్రీనివాస్, %ాఖణ% నగర్ కాలనీ వాసులు పాపారావు , రమణ, రమేష్ వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు కృష్ణ, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, మారుతినగర్ కాలనీ సెక్రటరీ వెంకట్ రెడ్డి, గాయత్రినగర్ బ్యాంకు కాలని సెక్రటరీ గడల శేఖర్, జాయింట్ సెక్రటరీ రవి కుమార్, బోళ్ల శ్రీకాంత్,వెంకటా చలం యూత్ నాయకులు ప్రకాష్, అమర్థ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి మండల కేంద్రంలోని కొత్త తహశీల్దార్ కార్యాలయం కోసం భూమి పూజ.... ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్....





రామగుండం:జనం రిపోర్టర్: రామగుండం: జూన్ 15. పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రజల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక ఘట్టం ప్రారంభమైంది. దాదాపు రూ.1 కోటి వ్యయంతో నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయం కోసం శనివారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ హాజరై భూమిపూజ చేశారు. వారితో పాటు వారి సతీమణి మనాలి ఠాకూర్ ఉన్నారు.ఈ కార్యాలయం 7 విభాగాల గదులు, ఆధునిక సదుపాయాలు, ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలతో నిర్మించనున్నారు. దీని నిర్మాణం పూర్తయ్యే తరువాత మండల స్థాయిలో ప్రజలకు తమ భూమి, రెవెన్యూ, పాస్బుక్, రెగ్యులర్ నమోదు, రిజిస్ట్రేషన్ వంటి ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా లభించే అవకాశం కలుగుతుంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ... పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. ప్రతి మండల కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే నా కృషి. ఈ తహశీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు తక్షణ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రజాసేవకు, పారదర్శక పాలనకు మార్గదర్శకమవుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు హర్షాతిరేకాలతో ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెవెన్యూ శాఖ అధికారులకు, ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజల కోసం కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

# మారుతి నగర్ లో డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన



జనం రిపోర్టర్: స్థానిక కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్, కాలనీలో డ్రైనేజ్ లైన్ అంత నిండిపోయి డ్రైనేజ్ మురికి నీరు అంత అపార్ట్మెంట్ లో మరియు రోడ్డుపై వరదలా పడుతుందని కాలనీ ప్రజలకు చాలా ఇబ్బంది కరంగా మారుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ తెలియజేశారు, వారు వెంటనే జలమండలి అధికారులతో మాట్లాడటం జరిగింది. డ్రైనేజ్ లైన్ అంత శుభ్రం చేయాలని మ్యాన్ హెూల్స్ అన్ని మరమ్మతులు చేయించాలని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలియజేశారు. కాలనీలో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ పరిశీలనలో కాలనీ వాసులు ప్రసాద్ యాదవ్, శంకర్ రావు, నాయకులు తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ అంటే స్ఫూర్తి ,ఐ.వి. పజానాట్యమండలి ఏపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి






ఎటపాక, జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈరోజు రాజుపేటలో శ్రీశ్రీ గారి 42వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డి.లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.వి. మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం అనేకమంది అనేక రకాలుగా పోరాటాలు చేశారని, శ్రీ శ్రీ అక్షరాలనే ఆయుధాలుగా మలిచి పేద ప్రజలను చైతన్యం చేశారని, సినీ మీడియా ద్వారా కూడా ప్రజలను చైతన్యవంతం చేశారని, శ్రీ శ్రీ ఒక ఉద్యమ కెరటం అని, ఒక ఉద్యమ స్ఫూర్తి అని ఐ.వి. అన్నారు. శ్రీ శ్రీ బాటలో అందరూ ముందుకు సాగాలని ఐ.వి. పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులు, మతోన్మాద శక్తులు ప్రజలను పీడిస్తున్న ఈ కాలంలో శ్రీ శ్రీ రచనల యొక్క ఆవశ్యకత ఎంతో ఉందని ఐ.వి. అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు గడ్డం స్వామి, గడ్డం సుధాకర్, డి.మాధవరావు, ప్రజానాట్యమండలి కళాకారులు నాగలక్ష్మి, చందు, కనక లక్ష్మి, కోలాటం కళాకారులు, గాయకులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు




### ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...

### పేదవారికి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

### ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది...

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు

ఇబ్రహీంపట్నం, జూన్ 15 జనం రిపోర్టర్ : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మండలంలో ఎవరు అయితే మొదటగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తారో వారికి రూ. 10,116/- బహుమతిగా ఇస్తానని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత కళను నెరవేర్చాలననే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇంటి కల అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం అన్నారు గ్రామాలలో జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్దేశించిన స్క్వేర్ పిట్స్ స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల వ్యవధిలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు కావున ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వెంకట్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దూదిగం గంగారం, మహిళా మండలి అధ్యక్షురాలు లక్కడి నర్సవ్వ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు క్యాత%శీ% తిరుపతి రెడ్డి, పాక్స్ చైర్మన్ అంకతి రాజన్న, మాజీ ఎంపీపీ దేవేందర్, మాజీ మండల అధ్యక్షుడు కాశీరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మేడికొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముక్కెర వేణుగోపాల్ యాదవ్, కనక జగన్, పాక్స్ డైరెక్టర్ గడ్డం శంకర్, కళ్ళెం గంగారెడ్డి, కనక నాగేష్, కాస ప్రశాంత్, పాక్స్ మాజీ చర్మెన్ మోర్తాడ్ గంగారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు దామెర శ్రీనివాస్, రావుల గణేష్, బుస రాజేశ్వర్, తిప్పిరి అశోక్, తలారి ఆనంద్, జనార్ధన్, వెంకటాద్రి, రామానుజం, ఎర్దండి గంగా మాత టెంపుల్ చర్మెన్ నాచుపల్లి రాజకుమార్, బండి రాజేష్, పల్లె రాజన్న, మోర్తాడ్ దేవరెడ్డి మరియు వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై అభిమానాన్ని చాటుకున్న రైతు



చొప్పదండి,జనం రిపోర్టర్ :చొప్పదండి పట్టణానికి చెందిన యువ రైతు కాంగ్రెస్ నాయకుడు రాజన్నల తిరుపతి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై తనకున్న అభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నాడు.తన పంట పొలం వరి నారుమడిలో ఎమ్మెల్యే పేరును వినూత్నంగా వడ్ల గింజలతో రాసి అభిమానం ప్రదర్శించాడు.తిరుపతి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం వల్ల రైతు ఆదాయం మరింత పెరిగింది.ఎమ్మెల్యే సత్యం చెరువుతో నియోజకవర్గ స్థాయిలో రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొని వారం రోజుల్లో డబ్బులు రైతులకు ఖాతాల్లో వేయించి ఎమ్మెల్యే రైతుల మన్ననలను పొందారు.అందుకే ఎమ్మెల్యే పై ఉన్న అభిమానాన్ని ఒక రైతుగా నారమడిలో ఆయన పేరు ప్రదర్శించి అభిమానం చాటుకున్నానని తిరుపతి అన్నారు.

# మల్లు బట్టి విక్రమార్కను సన్మానించిన తులసిరాజ్ యాదవ్



**ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 15 జనం రిపోర్టర్:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను హైదరాబాదులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలకు రాష్ట్రమంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసిరాజు యాదవ్ భట్టి విక్రమార్కను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న బట్టి విక్రమార్కకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తులసిరాజ్ యాదవ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.**

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కొడులకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి! టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం




వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 15 జనం రిపోర్టర్: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) మహబూబ్ నగర్ జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం దేవరకద్ర మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ మహాసభకు జె ఎన్ దేవదాన్నం జిల్లా ఆధ్యక్షులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం హాజరయ్యారు ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవసారి వచ్చింది. వివిధ రంగాలలో పని



చేస్తున్న కార్మికులు ఏనో ఉద్యమలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కొడులుగా మర్చి పెట్టుబడిదరులకు అనుకూలంగా చట్టాలని రూపొందిస్తుంది. కార్మికులకు కాంట్రాక్ట్, ఔటసోర్సింగ్, చిన్న ఉద్యోగులకు ఉన్న చట్టలు హక్కులు రద్దయి బానిసలుగా కార్మికవర్గాని మార్చాబోతుంది. అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పాట్ల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానలను దేశ వ్యాపితంగా సమ్మె వివిధ పోరాటాల రూపంలో కోట్లమంది కార్మికులు ఉద్యమించాలని. అయన పిలుపునిచ్చారు.ఈ మహాసభ ప్రారంభనికి ముందు కార్మికుల చిహణమైన సుత్తికొడవాలి జెండాను జిల్లా అధ్యక్షులు జె యన్. దేవధానం ఆవిష్కరించారు. అనంతరం మహాసభలో కార్మిక ఉద్యమంలో అమరులైన అమరవీరుల సంతాప తీర్మాణాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు ప్రవేశపెడుతూ మౌనం పట్టించడం జరిగింది. అమరవీరులను స్మరిస్తూ అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కోశాధికారి కే. చంద్రన్న పాటలు పాడినారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(యం.ఎల్)మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సిహెచ్. రాంచందర్. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండా రెడ్డి, టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వెంకటేష్,రాష్ట్ర నాయకులు పి. అరుణ్ కుమార్, జిల్లా ఉపధ్యక్షులు కోళ్ల. వెంకటన్న, జిల్లా కోశాధికారి కే.గణేష్, కేజీ వి బి జిల్లా అధ్యక్షురాలు అరుణక్క, జిల్లా అధ్యక్షులు, వెంకట్రాములు, రైస్ మిల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు పి దాసు, బి ఓ సి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండన్న, ప్రముఖ నాయవాది ఆర్ ఆర్ మాన్యం,సిపిఐ(యం ఎల్) మాస్ లైన్ మండల నాయకులు పుట్ట రాజు, తోపాటు ఈ మహాసభలో వివిధ రంగాలలో పని చేస్తున్నఅసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్



చొప్పదండి,జనం రిపోర్టర్ :అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు.నియోజకవర్గంలోని కొడిమ్యాల మండల కేంద్రంలో మాదిగ కులస్తుల ఆధ్వర్యం లో జరుగిన గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలకు మహేష్ హాజరయ్యారు. అనంతరం కుల బంధవులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు సమర్పించారు.అమ్మవారి దయ వల్ల అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పచ్చని పంట పొలాలతో విలసిల్లాలని కోరారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీ రంగానికి పెట్టుబడుల వరద..

## వచ్చే ఐదేళ్లలో 3.4 లక్షల కోట్లు వచ్చే అవకాశం



కొలియర్స్ ఇండియా అనే కన్సల్టింగ్ సేవల సంస్థ ఇటీవల ఓ నివేదికను వెల్లడించింది. దేశంలో ఈవీ పరిశ్రమ ప్రగతిని వివరించింది. ఆ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. దాని ప్రకారం వచ్చే ఆరేళ్ల అంటే 2030 నాటికి దేశంలోని ఈవీ, అనుబంధ పరిశ్రమలలో రూ.3.4 లక్షల పెట్టుబడులు రానున్నాయి. ఈ రంగంలో స్థిరమైన ప్రగతి కనిపిస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నెమ్మదిగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 8 శాతం రేటుతో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈవీల విక్రయాలు పెరగడానికి మెరుగైన తయారీతో పాటు చార్జింగ్ సదుపాయాల కల్పించాలి. ధరలలో అంతరాలను తగ్గించాలి. దేశంలో 2030 నాటికి అమ్ముడయ్యే వాహనాలలో 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దానికి ప్రకారం దాదాపు 8 కోట్ల ఈవీలు అమ్ముడుకావాలి. ప్రస్తుతానికి ఈ వాటా కేవలం 8 శాతం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ విక్రయించిన ఈవీలను 50 లక్షలు



దాటలేదు. ఈ ఏడాది మాత్రం 20 లక్షలు అమ్ముడవుతాయని అంచనా. ఈ ప్రకారం ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఆరేళ్లలో ఏడాదికి సగటున ఆరు రెట్లు సేల్స్ పెరగాల్సి ఉంది. అయితే ఇది కొంచెం కష్టమైన విషయమే. ఈవీ రంగంలో రాబోయే ఐదు నుంచి ఆరేళ్లలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టనున్నారు. ఇవి రియల్ ఎస్టేట్ అవకాశాలను, పారిశ్రామిక, గిడ్డంగుల రంగానికి ప్రోత్సాహం అందించనుంది. భూసేకరణను వేగవంతం చేయడం, లిథియం- అయాన్ బ్యాటరీలతో సహా ఈవీ మరియు ఓఈ తయారీ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేసే అవకాశం ఉంది. సబ్సిడీలు, పన్ను రాయితీలు, దేశీయంగా ఉత్పాదన, చార్జింగ్ మౌలిక సదుపాయాలు వంటి విషయాలను ఈవీల విక్రయాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వీటి ద్వారానే 2030 నాటి లక్ష్యాలన్ని చేరుకోగలిగే అవకాశం లభిస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. నిత్యం అనేక కంపెనీల వాహనాల విడుదలవుతున్నాయి. అతి పెద్ద జనాభా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయిలో వీటి విక్రయాలు జరగడం లేదు. ముఖ్యంగా చార్జింగ్ స్టేషన్లు సరిపడినన్ని లేకపోవడమే దీనికి ప్రధానం కారణం. అలాగే మామూలు వాహనాలతో పోల్చితే వీటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడక్కడా ఈవీల నుంచి పొగలు, మంటలు రేగుతున్నట్టు వస్తున్న వార్తలు కూడా వీటి కొనుగోలు వేగంగా పెరగకపోవడానికి కారణమవుతున్నాయి.

# ఇక ఏఐ లవ్..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం**

**ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు**

**ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే యాప్‌లు 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు**

**ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం**

**2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం**

**అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు**




ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లూ నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకుతోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాధీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం' - ఎరిక్ స్మిత్, గూగుల్ మాజీ సీఈవో

### ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హెలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

### వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికిఉంటే... ఏఐ లవర్ చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



### స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరికొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్‌సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట. ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.

### సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!

**21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు**

**ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు**

**అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం**

**ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన**

**పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు**



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్థవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది.

### 21 ప్రభుత్వ శాఖలతో వర్క్‌షాప్

సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

### ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏఐ పాలనలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో దశలవారీగా ఏఐ సాంకేతికత వినియోగాన్ని పెంచేలా ఒక రోడ్‌మ్యాప్ రూపొందించే అంశంపై జేపీఏఎల్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కలసి పనిచేస్తున్నాయి.

### ఇప్పటికే పలు యాప్‌లు అందుబాటులోకి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ విజయోత్సవాల్లో భాగంగా రైతులు, యువత, మహిళలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 3 ఐటీ, ఏఐ ఆధారిత అప్లికేషన్లను విడుదల చేసింది. మరో అప్లికేషన్‌ను ప్రభుత్వమే వినియోగిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అగ్రికల్చర్ డేటా ఎక్స్ఛేంజీ సంయుక్తంగా ఒక అప్లికేషన్ రూపొందించాయి. వేగంగా డేటా మార్పిడి, వ్యవసాయ ఆవిష్కరణలను ఈ యాప్ వేగవంతం చేస్తుంది. రైతులు రూ.లక్షలోపు రుణాలను గతంలో మాదిరిగా వారాల తరబడి కాకుండా రెండు రోజుల వ్యవధిలోనే పొందడం సాధ్యమవుతుంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ది మిత్ర'పేరిట ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించింది. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పసిగట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. మాదక ద్రవ్య రహిత వాతావరణంలో పిల్లలు పెరిగేలా ఈ యాప్ తోడ్పడుతుంది. గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపు కోసం 'సన్మతి'యాప్ రూపొందించారు. ఏఐ వినియోగంపై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచడంలోనూ ఈ యాప్ సాయపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలు కోసం రూపొందించిన 'ఇందిరమ్మ యాప్'తో ప్రస్తుతం లబ్ధిదారుల పరిశీలన జరుగుతోంది. భవిష్యత్తులో ఈ యాప్ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో కీలకంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం

జేపీఏఎల్ సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనేక ప్రతిపాదనలు అందాయి. ఏయే విభాగాల్లో ఏయే అంశాల్లో ఏఐ వినియోగం సాధ్యమవుతుందో పరిశీలిస్తున్నాం. 21 ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు అందినా తొలిదశలో ఐదు శాఖలను ఎంపిక చేసి ఏఐ ఆధారిత అప్లికేషన్లు తయారు చేయాలని భావిస్తున్నాం. త్వరలో సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులతో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు

### ఈ-టూవీలర్స్‌లోనూ పెద్ద కంపెనీలే..

హీరో మోటోకార్ప్, హెూండా, టీవీఎస్, బజాజ్, సుజుకీ, యమహా.. భారత ద్విచక్ర వాహన మార్కెట్లో ఈ కంపెనీలదే రాజ్యం. మారుమూల పల్లెల్లోనూ ఈ బ్రాండ్ల వాహనాలే దర్శనమిస్తాయి. సువిశాల భారతావని అంతటా ఇవి తమ నెట్‌వర్క్‌ను దశాబ్దాలుగా పెంచుకున్నాయి. విక్రయ శాలలే కాదు సర్వీసింగ్‌ను



కూడా కస్టమర్లకు చేరువ చేశాయి. మాస్ మార్కెట్‌ను పూర్తిగా ఇవి చేతుల్లోకి తీసుకున్నాయంటే ఆశ్చర్యంవేయక మానదు. హైదరాబాద్-,ఇంత బలమున్న ఈ దిగ్గజాలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోనూ పాగా వేస్తాయనడంలో సందేహం లేదు. ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ బజాజ్, టీవీఎస్ తమ సత్తా చాటుతున్నాయి. హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా వేగం పెంచి నవంబర్‌లో టాప్-5 స్థానానికి ఎగబాకింది. పెద్ద కంపెనీలే ఈ-టూవీలర్స్‌లోనూ అడ్డా వేస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ఈ-టూవీలర్స్ పరిశ్రమ ఈ ఏడాది నవంబర్ 11 నాటికే 10,00,000 యూనిట్ల మైలురాయిని దాటింది.

### మళ్లీ హమారా బజాజ్..

2024 డిసెంబర్ తొలి వారంలో అమ్ముడైన ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌లో టాప్-4 కంపెనీల వాటా ఏకంగా 82 శాతం ఉందంటే భవిష్యత్ ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. మిగిలిన 18 శాతం వాటా కోసం దేశవ్యాప్తంగా 200లకుపైగా బ్రాండ్లు పోటీపడుతున్నాయి. భారత స్కూటర్స్ మార్కెట్లో ఒకప్పుడు రారాజులా వెలుగొందిన బజాజ్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ చేతక్ రూపంలో స్కూటర్స్ విభాగంలోకి రీఎంట్రీ ఇచ్చి హమారా బజాజ్ అనిపించుకుంటోంది. డిసెంబర్ తొలివారంలో బజాజ్ 4,988 యూనిట్లతో తొలి స్థానంలో నిలిచింది. టీవీఎస్ మోటార్ కంపెనీ 3,964 యూనిట్లతో రెండవ స్థానంలో ఉంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీల మధ్యే పోటీ తీవ్రంగా ఉంది. ఓలా 3,351, ఏథర్ ఎనర్జీ 2,523 యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఓలా అమ్మకాలు అక్టోబర్‌లో 41,775 యూనిట్ల నుంచి నవంబర్‌లో 29,191 యూనిట్లకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ వాహనాల నాణ్యతపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

### పెద్ద కంపెనీల మధ్యే పోటీ..

తదుపరితరం చేతక్‌ను డిసెంబర్ 20న ప్రవేశపెట్టేందుకు బజాజ్ రెడీ అయింది. 2019-20లో కేవలం 212 యూనిట్లు విక్రయించిన బజాజ్.. 2020-21లో 1,395 యూనిట్లు, ఆ తర్వాతి ఏడాది 8,187, 2022-23లో 36,260 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో 1,15,702 యూనిట్లను సాధించింది. 2024-25 ఏప్రిల-నవంబర్‌లో 1,34,167 యూనిట్లు రోడ్డెక్కాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 2023 జనవరిలో 10,465 యూనిట్ల సేల్స్ నమోదు చేసింది. ఏడాదిలోనే ఈ సంఖ్య 47 శాతం పెరిగింది. 2024 నవంబర్‌లో ఈ కంపెనీ 26,971 యూనిట్ల అమ్మకాలను దక్కించుకుంది. ఈ నెలలోనే విదా వీ2 మోడల్‌ను ఆవిష్కరించిన హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా ఈ-టూవీలర్స్‌లో పట్టు సాధిస్తోంది. ఈ కంపెనీ 2023 జనవరిలో 157 యూనిట్లు విక్రయించింది. 2024 జనవరిలో ఈ సంఖ్య 1,495కు చేరుకుంది. నవంబర్‌లో ఏకంగా 7,309 యూనిట్ల అమ్మకాలను సాధించి టాప్-5 స్థానాన్ని అందుకుంది.

### క్యూలో మరిన్ని దిగ్గజాలు..

2025 తొలి త్రైమాసికం నుంచి నేను సైతం అంటూ హెూండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా రెడీ అవుతోంది. యాక్టివా-ఈ, క్యూసీ1 మోడళ్లను కంపెనీ భారత మార్కెట్లో ఇటీవలే ఆవిష్కరించింది. 2025 జనవరి 1 నుంచి బుకింగ్స్ స్వీకరిస్తారు. ఫిబ్రవరి నుంచి డెలివరీలు ప్రారంభం అవుతాయని కంపెనీ ప్రకటించింది. సంస్థకు దేశవ్యాప్తంగా 6,000 పైచిలుకు సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్స్ ఉన్నాయి. 2025లో 1,00,000 యూనిట్ల ఈ-స్కూటర్స్ తయారు చేయాలని లక్ష్యంగా చేసుకుందంటే కంపెనీకి ఉన్న ధీమా అర్థం చేసుకోవచ్చు. మరోవైపు సుజుకీ, యమహా ఎంట్రీ ఇస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన పరిశ్రమ సరికొత్త రికార్డుల దశగా దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. యమహా ఇప్పటికే హైబ్రిడ్ టూ వీలర్స్ తయారు చేస్తోంది. సుజుకీ నియో ఎలక్ట్రిక్ టూ వీలర్ కొద్ది రోజుల్లో రంగ ప్రవేశం చేయనుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com